19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 10 జనవరి 2025 పేజీలు : 8

## శిశుగృహ నుండి శిశువు దత్తత



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జనవరి 9 :** మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని కరీంనగర్ శిశు గృహలో పెరుగుతున్న నాలుగు నెలల మగ శిశువును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతులమీదుగా సిద్దిపేటకు చెందిన పిల్లలు లేని దంపతులకు దత్తత ఇచ్చారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో గురువారం జరిగిన ఈ దత్తత కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలని అన్నారు. ఇందుకు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం భగత్ నగర్ కరీంనగర్ లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, డిసిపిఓ పర్వీన్, పిఓ తిరుపతి, శిశు గృహ మేనేజర్ తేజస్వి, సోషల్ వర్కర్ రాజేష్ పాల్గొన్నారు.



## ముస్తాబైన ధర్మపురి

రామ కిష్టయ్య సంగన భట్ల...

ధర్మపురి క్షేత్రంలో, వైకుంఠ (ముక్కోటి) ఏకాదశి ఉత్సవాలకు శుక్ర వారం నిర్వహించేందుకై అన్ని ఏర్పాటు పూర్తి చేశారు. సంప్రదాయ రీతిలో నిర్వహించే ఈ ఉత్సవ వేడుకలకై వైకుంఠ ద్వార దర్శదార్థం అధిక సంఖ్యలో భక్తులు రానున్నందున దేవాలయాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది ముస్తాబు చేశారు. దేవస్థానం ఈఓ శ్రీనివాస్ మార్గదర్శకత్వంలో, ఆస్థాన వేద పండితులు బొజ్జా రమేశ శర్మ, అర్చకులు నంబి శ్రీనివాసా చార్య, నేరెళ్ల శ్రీనివాసా చార్య, అర్చకులు, సిబ్బంది సహకారంతో ఏర్పాటు గావించారు. శుక్ర వారం ప్రాతః కాలంలో 2.30 గంటల నుండి లక్ష్మి సమేత యోగానంద, ఉగ్ర నారసింహ, శ్రీవెంకటేశ్వర ప్రధానాలయాలలో క్షీరాభిషేకం, నివేదన, 4గంటలకు వైకుంఠ ద్వారం వద్ద పుష్ప వేదిక పై స్థానిక దైవాలను ఆసీనుల గావించి, ప్రత్యేక పూజలు, నివేదనలు, సహస్రనామార్చనలు, పుష్పవేదికపై -2లో





# నేడు వైకుంఠ ఏకాదశి

మధ్యాహ్న భోజన

## కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం

◆ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**చురకలు విలేకరి, ధర్మపురి, జనవరి 9 :** మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.గురువారం ధర్మపురి పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల లో ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చిన వంట పాత్రలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా వచ్చిన వంట పాత్రల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలుపుకుంటున్నామ న్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండే కార్మికుల వేతనాల పెంపు,విద్యార్థులకు పెట్టే గుడ్డు ధరలు పెంచడం వంటి తదితర సమస్యలను నా దృష్టికి తీసుకురావడం జరిగిందని, కచ్చితంగా ఇట్టి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. వంటకు సిలిండర్లు లేక కొంత ఇబ్బంది కలుగుతుందని చెప్పడం జరిగిందని ఎక్కడైతే సిలిండర్ల అవసరం ఉందో విద్యా శాఖ అధికారులు నివేదిక ఇవ్వాలని సూచించారు.జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ఆ సమస్యను 2లో

ఆచారాలు, సంప్రదాయాలకు

## నిదర్శనం సంక్రాంతి పండుగ

◆అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా.వి.నరేందర్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 9 :** ఆచారాలు, సంప్రదాయాలకు నిదర్శనం సంక్రాంతి పండుగ అని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని అల్ఫోర్స్ పాఠశాలలో జరిగిన ముందస్తు సంక్రాంతి సంబరాలకు ఆయన హజరై శ్రీ గోదాదేవి చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వళన చేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ పల్లెశోభను తలపిస్తుందని, ఈ పండుగ ద్వారా సకల శుభాలు జరుగుతాయని, సంక్రాంతి పండుగకు దేశంలో విశిష్టత ఉందని, భారతదేశంలోనే కాకుండా ప్రపంచంలోని పలు దేశాల్లో సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకుంటారన్నారు. భోగి పండుగతో ప్రారంభమై, రెండవ రోజు మకర సంక్రాంతి, మూడవరోజు కనుమ పండుగను జరుపుకుంటారన్నారు. భోగభాగ్యాలు కల్గడానికి భోగి పండుగను, సకల శుభాలు పొందడానికి సంక్రాంతిని, సౌభాగ్యం కల్గడానికి కనుమ పండుగను జరుపుకుంటారన్నారు. అనంతరం చిన్నారులు చేసిన నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# యువత చెడు వ్యసనాలకు పోయి జీవితం పాడు చేసుకోవద్దు

**-ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్**




**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (09) :** యువత చెడు వ్యసనాలకు పోయి జివితం పాడు చేసుకోవద్దని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్ అన్నారు. ఇబ్రహింపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలో గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధ్యార్ధులకు రోడ్డు బద్రత వారోత్సవాల సంధర్భంగా అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతు రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చునన్నారు. మైనర్ లు వాహనలు నడపరాదని, చెడు వ్యసానలకు పోయి జివితం పాడుచేసుకోవద్దన్నారు, వాహనం నడిపేట ప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని ,ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని, అతివేగం అనర్ధదాయకమని, మద్యం తాగి వాహనం నడపవద్దన్నారు. ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని హెచ్చరించారు. ప్రతి వాహనదారులు గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోదండపాణి, ఉపాధ్యాయులు, పోలిస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోటిలింగాలలో పుష్యమాస జాతర ఉన్నట్టా లేనట్టా?

**-ఉంటే జాతర ఏర్పాట్లేవి. ప్రచారమేది?**
**-ఆలయ ఉత్సవాల క్యాలండర్ విడుదల చేయాలి**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జనవరి 9 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల శ్రీ పార్వతి కోటేశ్వరస్వామి ఆలయం,పుణ్య గోదావరి తీరంలో ప్రతియేట పుష్యమా సంలో ప్రతి ఆదివారం జాతర ఉత్సవాలు జరుపుకోవడం పూర్వం నుండి వస్తున్న ఆన వాయితి,దీనికి ప్రస్తుతం ఆలయ నిర్వాహకులు తిలోద కాలిచ్చినట్లు తెలుస్తుంది. చుట్టుపక్క మండలాలతో పాటు దూరప్రాంతాల నుండి పుష్యమా సం లో ప్రతి ఆదివారం గోదావరి పుణ్య స్నానాలతో పాటు,కోటేశ్వ రస్వామిని దర్శించుకోవ డానికి వేలాదిమందిభక్తులువచ్చేవారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మాణం కాక ముందు పుష్యమాస కాలంలో గోదావరిలో ఎక్కువగా నీరు ఉండక పోవడంతో భక్తులు గోదావరి స్నానాలతో పాటు ఇసుక మెటలపై వంట వార్పు చేసుకొని భక్తిశ్రద్ధలతో మొక్కులు తీర్చుకునేవారు. ప్రస్తుతం గోదావరి ఎల్లంపల్లి రిజర్వాయర్ గా మారడంతో గోదావరి ఒడ్డున పరిసర ప్రాంతాల్లో భక్తులకు ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉంది.కానిఆలయ కార్య నిర్వా హకులు తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.పుష్యమాసం జాతర విషయంలోఎలాంటి చర్యలు, ఏర్పాట్లు చేపట్టడం లేదంటే ఆలయకార్య నిర్వాహణ అధికారికి ఈ జాతర గురించి తెలుసో,తెలియదోనని అను మానం కలుగుతుంది. పుష్య మాసం లో పురాతనం నుండి వస్తున్న గోదావరి పుణ్యస్నాణా ల జాతర ను అన్ని ఏర్పాట్లతో ఘనంగా నిర్వ హించాల్సింది పోయి, ఎలాంటి ఏర్పాట్లు చేయ కుండాపుష్యమాస జాతరకు తిలోదకాలు ఇవ్వడంతో భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా దీనిపై సమీక్ష నిర్వహించి పుష్యమాస జాతరను పునరుద్దరించేలా చర్యలు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు.ముఖ్యంగా కోటిలింగాల ఆలయ ప్రతియేట నిర్వహించే ఉత్సవాల క్యాలండ ర్ ను విడుదలచేసిఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని పలు వురు ఆలయ అధికారులకు సూచిస్తున్నారు.

## నేషనల్ ఎస్ జీ ఎఫ్ హ్యాండ్ బాల్ పోటీలకు టెక్నికల్ ఆఫీషి యల్స్ ఎంపిక







**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జనవరి 9 :** 68వ జాతీయస్థాయి ఎస్ జీ ఎఫ్ అండర్ 17 ఇయర్స్ బాల బాలికల హ్యాండ్బాల్ పోటీలకు టెక్నికల్ అసోసియేట్స్ గా ఉమ్మ డి జిల్లాకు చెందిన జిట్టవేని శ్రీను పి డి జిల్లా పరిషత్ హై స్కూల్ కొరపల్లి,మండలం జమ్మికుంట. జేట్టిపల్లి అశోక్. పి డి జిల్లా పరి షత్ హై స్కూల్ వర్షకొండ, ఇబ్ర హీంపట్నం మండలం. కలిగేటీ శ్రీనివాస్ ఎన్ఐఎస్ హ్యాండ్బాల్ కోచ్ రామడుగు లను జనవరి 10 నుండి 14 వరకు మహబూ బ్ నగర్ జిల్లాలో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు టెక్నికల్ అఫీషియల్సుగా నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి రామ్ రెడ్డి ఉత్తర్వుల ను జారీ చేశారు.వీరి ఎంపిక పట్ల జిల్లా ఎస్ జీ ఎఫ్ కార్యదర్శి బి వేణుగోపాల్,డి వై ఎస్ ఓ శ్రీనివాస్ గౌడ్ ,జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం టీఎస్ అధ్యక్ష కార్యదర్శులు అంతడుపుల శ్రీనివాస్, మహమ్మద్ యునిస్ పాషా, ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నందెల్లి మహిపాల్, జనార్ధన్ రెడ్డి, సీనియర్ పీడీలు సంపత్ రావు, కే కృష్ణ, బాబు శ్రీనివాస్, గిన్ని లక్ష్మణ్, తదితరులు అభినందించారు.

## ఆర్థిక సాయం చేసిన విశ్వహిందూ పరిషత్ భజరంగ్ ధళ్ సభ్యులు



**చురకలు విలేకరి, బీర్ పూర్ జనవరి 09 :** బీరు పూర్ మండలం లోని కండ్లపెల్లి గ్రామంలో గత నెల క్రితం ప్రమాద వసతు బావి లో పడి మరణించిన భజన బృందం సభ్యుడు తిర్రి రాజన్నకు మానవ దృక్పదం తో విశ్వహిందూ పరిషత్ మరియు భజరంగ్ ధళ్ సభ్యులు 9000 రూపాయలు వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ అర్చకులు వోద్దిపర్తి మధుకూమార్ చార్యులు.బి జే పి మండల అధ్యక్షులు ఆడపు నర్సయ్య.శ్రీ కృష్ణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఓగుల అజయ్ విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు బండారి రవి ఉపద్యాక్షులు గషకుర్థి రమేష్ భజరంగ్ ధళ్ అద్యక్షులు భీమన్న సభ్యులు కోట కిషన్ పర్వతం శ్రీనివాస్ విశ్వహిందూ పరిషత్ భజరంగ్ ధళ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తాసిల్దార్‌ని పరామర్శించిన మిత్ర బృందం



**చురకలు ప్రతినిధి,కోరుట్ల జనవరి,09 :** కోరుట్ల తహశీల్దార్ ఇట్యాల కిషన్ తండ్రి వెంకటయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా వారి స్వస్థలం కనగర్తి వెల్లి కోరుట్ల తహసిల్దార్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపిన సామాజిక సేవకుడు మొహమ్మద్ అజరోద్దిన్, జగిత్యాల టి ఎన్ జి ఓ ఎస్ అసోసియేషన్ అధ్యక్షులు మహమూద్ ,డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్ , కథలాపూర్ సీనియర్ అసిస్టెంట్ సోహేల్, రిపోర్టర్ మొహమ్మద్ సుజాయిత్ అలీ లు సంతాపం తెలిపారు.

## చైనామంజాపై అవగాహన కల్పించాలి



**చురకలు విలేకరి, మెట్ పల్లి, జనవరి 9 :** చైనామంజాపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని కోరుతూ గురువారం గురుకులాల రాష్ట్ర కమిటీ సభ్యులు గోరుమంతుల సురేందర్ మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంకాంత్రి పండుగ సందర్భంగా విద్యార్థు లు పతంగులు ఎగురవేస్తారని, దానికి చైనామంజ వినియోగించకుండా, చైనా మంజా వల్ల జరిగే అనర్థాలను అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సదానందం, జగన్ గౌడ్, రమేస్, వెంకటేష్, సాగర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చైర్పర్సన్ పరామర్శ



**చురకలు విలేకరి, మెట్ పల్లి, జనవరి 9 :** మెట్ పల్లి మున్సిపల్ పారిశుధ్య కార్మికుడు మారంపల్లి రాజం మృతి చెందగా గురువారం వారి కుటుంబాన్ని మున్సిపల్ చైర్పర్సన్ రానవేణి సుజాత సత్యనారాయణ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంత్యక్రియల నిమిత్తం రూ. 10వేల ఆర్థిక సాయాన్ని మృతుని కుటుంబానికి అందించారు. చైర్పర్సన్ వెంట కౌన్సిలర్ బర్ల రమేష్, సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, జవాన్ ముజీబ్, ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉస్మాన్, కార్మికులు తదితరులున్నారు.

## 200 పడకల ఆస్పత్రిని మంజూరు చేయాలి



**-ఆస్పత్రుల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి**
**-మంత్రి రాజనర్సింహను కలిసి విన్నవించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 9 :** జగిత్యాల జిల్లా కేంద్రంలో 200 పడకల ఆస్పత్రిని మంజూరు చేయాలని, ఆస్పత్రుల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరుతూ గురువారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ హైద్రాబాద్లో రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మంత్రి దామోదర రాజనర్సింహతో మాట్లాడుతూ జగిత్యాల జిల్లా కేంద్రంలో గతంలో మెడికల్ కాలేజిని ఏర్పాటు చేశారని, మెడికల్ కాలేజికి అనుబంధంగా 200 పడకల ఆస్పత్రిని మంజూరు కాలేదని, దీనివల్ల భవిష్యత్తులో మెడికల్ కాలేజి గుర్తింపుకు ఇబ్బంది కలగవచ్చని మంత్రికి వివరించారు. వెంటనే స్పందించి జగిత్యాల మెడికల్ కాలేజికి అనుబంధంగా 200 పడకల ఆస్పత్రిని మంజూరు చేయాలని, మెడికల్ కాలేజి ప్రిన్సిపల్, జిల్లా ప్రధాన ఆస్పత్రి సూపరిండెంట్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు.

# అప్పులను అధిగమిస్తూ రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు

## -ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మన్ కుమార్



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జనవరి 9 :** గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పచేసి కాంగ్రెస్ ప్రభుత్వానికి అప్పగించినప్పటికి అట్టి అప్పులను అధిగమిస్తూ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్టు ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మన్ కుమార్ స్పష్టం చేశారు.నియోజకవర్గం లోని వెల్గటూర్ మండల కేంద్రం వివిఎస్ ఆర్ గార్డెన్లోగురువారంఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మీ,సి ఎంసహా యనిధి చెక్కులు పంపిణీ చేసిన అనంతరం ఆయనమాట్లాడారు. 23 లక్షల 47 వేల 5 వందల విలువ గల 69 మంది లబ్ది దారులకు సిఎంఆర్ఎఫ్,49 లక్షల విలువగల 49 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను విప్ అడ్లూరి పంపిణీ చేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. సాగు రైతుకు భరోసా ఇచ్చేవిధంగా,ఇందిరమ్మ పథకం ద్వారా ఆర్థిక సహాయం అందించేలాప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ,రైతులకు ఇప్పటికే 2 లక్షల రుణాలు మాఫీ చేయడం జరిగిందని,రుణ మాఫీ కానివారు ఉంటే వారికి కూడా రుణమాఫీచేసేవిదంగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందిరమ్మ ఇండ్లను గ్రామ సభ నిర్వహించి అర్హులైన లబ్ధదారు లను ఎంపిక చేస్తామని అడ్లూరి తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక భవనంకు బోర్వెల్ దాత మసూద్ అలీ



**చురకలు ప్రతినిధి కోరుట్ల జనవరి,09 :** కోరుట్ల పట్టణములో మహమూద్ అలీ మెమోరియల్ ట్రస్టు మరియు జమాతే ఇస్లామి హింద్ కోరుట్ల పట్టణ శాఖ వారిచే సి ప్రభాకర్ భవన్ ,భారత కమ్యూనిస్టు పార్టీ ఆవారనలో బోర్వెల్ వేసి మోటర్ బిగించారు. ఈ బోర్వెల్ స్విచ్ ఆన్ చేసి ప్రారంభించిన బీడీ న్యూస్ కాంట్రాక్టర్ అహ్మద్ అబ్దుల్ నయీమ్ .ఈ కార్యక్రమంలో బోర్వెల్ దాత మహమూద్ అలీ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ మసూద్ అలీ, జమాతే ఇస్లామీ హింద్ కోరుట్ల పట్టణ అధ్యక్షుడు ఇలియాస్ ఖాన్, మొహమ్మద్ నైముద్దీన్ ప్రొఫెసర్ రిటైర్డ్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్, మహమ్మద్ షేక్ పాల్గొన్నారు. సిపిఐ నాయకులు చెన్న విశ్వనాథం ,సుతారి రాములు,ఎండి మౌలానా , రామిళ్ళ రాంబాబు సి. ప్రభాకర్ గ్రంథాలయం అధ్యక్షులు రాస భూమయ్య, సాంబార్ మహేష్ పాల్గొని దాతలను అభినందించారు.

## ఎంపి నిధుల ప్రొసిడింగ్ పత్రం అందజేత



**చురకలు విలేకరి, మెట్ పల్లి, జనవరి 9 :** నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ సహకారంతో మంజూరైన నిధుల ప్రొసిడింగ్ పత్రాన్ని గురువారం బిజెపి పట్టణ అధ్యక్షుడు బోడ్ల రమేష్, ఓబిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్ లు సంఘ బాధ్యులకు అందించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘానికి రూ.3.50లక్షల ప్రొసిడింగ్ పత్రాన్ని సంఘ నాయకులకు బిజెపి నాయకులు అందించారు. ముదిరాజ్ సంఘ భవనానికి నిధులు మంజూరు చేసిన ఎంపి అర్వింద్కు సంఘ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధికార ప్రతినిధి వడ్డెపల్లి శ్రీనివాస్, కౌన్సిలర్ చెట్పల్లి మీనా సుఖేందర్, నాయకులు యాదగిరి బాబు, చరణ్, నరేందర్, చిన్న గంగారాం. గంగ నర్సయ్య, లక్ష్మినారాయణ, భూమయ్య, రమేష్, వెంకటేష్, సత్యనారాయణ, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళల్లో చైతన్యం నింపేందుకే ముగ్గుల పోటీలు



**చురకలు విలేకరి, రాయికల్, జనవరి 9 :** మహిళల్లో చైతన్యం నింపేందుకే ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు తహసిల్దార్ ఖయ్యూం అన్నారు. గురువారం రాయికల్ మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని అంగన్వాడి,మహిళా సంఘ సభ్యులు,మహిళా పంచాయితీ కార్యదర్శులు, కారోబార్లకు ముగ్గుల పోటీలను నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక మన పండుగలు అని అన్నారు.విద్యతోనే మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తానని విద్య కున్న ప్రాముఖ్యతను వివరించారు.ముగ్గుల పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సుష్మ,డిప్యూటీ తాహాసిల్దార్ గణేష్,ఏఈ ప్రసాద్, ఏపీఎం శ్రీనివాస్ చక్రవర్తి, పంచాయితీ కార్యదర్శులు అంగన్వాడీ సిబ్బంది మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెగుళ్ల పై రైతులు అప్రమత్తంగా ఉండాలి



**చురకలు విలేకరి, మల్లాపూర్, జనవరి 9 :** వాతావరణ పరిస్థితుల్లో పంటపై ఆశించే తెగుళ్ల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏడీఏ దండ రమేశ్ సూచించారు. గురువారం మండలంలోని గుండంపల్లి, మల్లాపూర్, మొగిలిపేట గ్రామాల్లోని ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, నిర్వహాకులకు పలు సూచనలిచ్చారు. అలాగే రైతులు వేసిన వరి, మొక్కజొన్న, చెరకు పంట పోలాలను స్థానిక రైతులు, వ్యవసాయాధికారులతో కలిసి పరిశీలించి, వాతావరణ మార్పులతో ఆశించే తెగుళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యవసాయాధికారుల సూచనల మేరకే ఎరువులను మోతాదు ప్రకారం పంటలపై పిచికారి చేసుకోవాలని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ ఓ లావణ్య, రెడ్డి వన్నెల చిన్నా సయాబు, రాపని మహేష్,ఇట్టెడ్డి సాయిరెడ్డి, పత్తేపూ గంగారెడ్డి, ఉన్నారు.

# గొల్లపల్లిలో ముగ్గుల పోటీలు



**చురకలు విలేకరి, గొల్లపల్లి, జనవరి 9 :** నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో ముందస్తుగా సంక్రాంతి ముగ్గుల పోటీలను జాతీయ మానవ హక్కుల సంస్థ జాతీయ అధ్యక్షులు ఆయిల్ని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గొల్లపల్లిలోని హై స్కూల్ ఆవరణలో మహిళలకు విద్యార్థులకు నిర్వహించారు. విజేతలైన మహిళలకు విద్యార్థినులకు బహుమతి ప్రధానం చేయడం చేశారు. ప్రధమ బహుమతి గొల్లపల్లి మండల గర్ల్స్ హై స్కూల్ విద్యార్థిని టి గీతాంజలి కి ద్వితీయ బహుమతిగా చిల్వాకోడురు గ్రామానికి చెందిన చొప్పదండి మల్లేశ్వరి, తృతీయ బహుమతి గొల్లపల్లి గర్ల్స్ హై స్కూల్ కు చెందిన ఎస్ దివ్య, నాలుగవ ఐదవ బహుమతి అక్షర ఏడో తరగతి విద్యార్థినికి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు నక్క గంగారం, స్థానిక తహసిల్దార్ వరందన్ అధ్యక్షులు సాయిని నరహరి, ఉపాధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చొప్పదండి చంద్రయ్య ,సభ్యులు రఘునందన్ రామ్ శంకర్ రమేష్ రాము చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా పటిష్ట చర్యలు



**చురకలు విలేకరి, జగిత్యాల, జనవరి 9 :** రాబోయే వేసవికాలానికి విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని ఎస్పిడిసిఎల్ ఎస్ఈ సాలియానాయక్ అన్నారు. గురువారం జగిత్యాల టౌన్ పరిధిలోని సెక్షన్ 1లో అదనపు 160 కెవి ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఈ సాలియానాయక్ మాట్లాడుతూ విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని. అదనపు ట్రాన్స్ఫార్మర్లు, అదనపు నియంత్రికల ఏర్పాటుతో లోడ్ను నియంత్రివచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఈ రాజిరెడ్డి, ఏడి ఈ జవహర్ లాల్ నాయక్, జగిత్యాల టౌన్ 1 ఏఈ సతీష్, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘన నివాళ్లు



**చురకలు విలేకరి, జగిత్యాల, జనవరి 9 :** తిరుపతిలోని వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల కేంద్రాల వద్ద జరిగిన తొక్కిసలాటలో మృతి చెందిన భక్తులకు గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆధ్యాత్మిక వాతావరణంలో క్రమశిక్షణగా ఉండి స్వామివారిని దర్శించుకోవాలని, ఆధ్యాత్మిక ప్రదేశాల్లో తొందరపాటు పనికిరాదన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎసిఎస్ రాజు, సత్యనారాయణ, కాశీనాథం, పోచమల్లు, శ్రీనివాస్, రామచంద్రం, శ్రీనివాస్, గంగాధర్, మల్లికార్జున్, భూమయ్య, అంజన్న, వెంకట్రెడ్డి, బాలన్న, దేవరాజం, రాజేందర్, మహేష్, రవి, విఠల్, దేవన్న తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ బావిలో పడి యువకుడి మృతి

**చురకలు విలేకరి, మల్లాపూర్, జనవరి 9 :** మండలంలోని గోర్రెపల్లి గ్రామ శివారులో వ్యవసాయ బావిలో పడి యువకుడి మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన గొర్రె వివరాల ప్రకారం మండలంలోని గోర్రెపల్లి గ్రామానికి చెందిన నేదునూరి కార్తీక్(14) యువకుడు గ్రామశివారులోని ఓ వ్యవసాయ బావిలో చేపలు పట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు కాలు జారీ బావిలో పడగా ఈత రాక మునిగిపోయి ఉంటాడని బావిస్తున్నారు. మృతుని తండ్రి రాజం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజు తెలిపారు.

# ముగ్గుల పోటీలు మేధాశక్తికి దోహదపడతాయి

**-ముగ్గులు వేయడం ఆరోగ్యానికి మేలు**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 9 :** ముగ్గుల పోటీలు మేధశక్తి దోహదపడతాయని, ముగ్గులు వేయడం వల్ల ఆరోగ్యానికి మేలు జరుగుతుందని. వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్, సురభి శ్రీధర్ అన్నారు.గోదావరిఖని మార్కండేయ కాలనీలోని, శ్రీ లిటిల్ జూనియర్స్ ప్లే స్కూల్ ఆధ్వర్యంలో, గురువారం ప్లే స్కూల్ విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి. ముఖ్య



అతిథులుగా, వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్.సురభి శ్రీధర్, అంజనిపుత్ర ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ గుర్రాల సురేష్, పాతశాల కరస్పాండెంట్ రేణిగుంట తిరుపతి, హాజరై మాట్లాడారు.రంగోలి' అనేది సంస్కృత పదం 'రంగవల్లి' నుంచి వచ్చింది. 'రంగ్?' అంటే 'రంగు', 'అవల్లి' అంటే 'వరుసలు, గీతలు' అని అర్థం. ఇంటి ముందు ముగ్గు పెడితే మంచి జరుగుతుందని, ఇంట్లోకి అతిథులకు ఆహ్వానించడానికి గుర్తు అని చెప్తుంటారు. ముఖ్యంగా సిరిసంపదల నిచ్చే లక్ష్మీ దేవిని ఇంట్లోకి ఆహ్వానించినట్లు భావిస్తారు అని తెలిపారు. ముగ్గులు వేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ముగ్గులు మహిళలోని మేధాశక్తికి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రతి ఒక్కరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నిర్మల దేవి, ప్లే స్కూల్ అధ్యాపకులు సుస్మిత, స్వప్న ,వాణిశ్రీ, సుమలత, మాధవి, అనుష తో పాటు శిరీష, రంజిత్ కుమార్ యాదవ్, వెంకటేష్, కిషోర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా బ్లాస్టింగ్ చేస్తున్న మూఠా గుట్టురట్టు

**-రాత్రి వేళల్లో యదేచ్ఛగా మట్టి తవ్వకాలు**
**-ముస్తాబాద్ సిరిసిల్ల ఎల్లారెడ్డిపేట తదితర ప్రాంతాలకు టిప్పర్లతో మట్టి తరలింపు**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 09 :** ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపురం గ్రామ శివారులోని అపరెల్ పార్కు వెనకాల గల అసైన్డ్ భూముల్లో ఎలాంటి అనుమతులు లేకుండానే అగ్రహారం గ్రామానికి చెందిన టిప్పర్ యజమానులు



ఎదెచ్ఛగా మట్టి వ్యాపారం చేసుకోవడానికి ప్రభుత్వ భూముల్లో ఉన్న పెద్ద పెద్ద బండరాలను బ్లాస్టింగ్ చేస్తున్నారు, ఈ విషయాన్ని స్థానికులు రెవిన్యూ అధికారులకు బుధవారం సమాచారం ఇచ్చారు.హుటాహుటిన అక్కడికి రెవిన్యూ అధికారులు వెళ్లి బ్లాస్టింగ్ కు ఉపయోగించిన ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకుని ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్కు తరలించినట్లు సమాచారం బ్లాస్టింగ్ చేసిన ఆ మూటా. సభ్యులను పోలీసులకు అప్పగించినట్లు సమాచారం.అగ్రహారం గ్రామానికి చెందిన టిప్పర్లు కలిగి ఉన్న వ్యక్తులు చాలా కాలంగా స్థానిక రెవెన్యూ అధికారులకు నెలనెలా మామూళ్ళు ఇస్తూ అసైన్డ్ భూముల్లో అనుమతులు లేకుండానే ఆక్రమంగా బండరాళ్ళను బ్లాస్టింగ్ చేస్తూ మట్టి తవ్వకాలు చేపట్టి ఆ మూటా లక్షల్లో మూడు పూలు ఆరు కాయలు గా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది.టిప్పర్ల వల్ల వెంకటాపూర్ నుంచి పోతిరెడ్డి పల్లె వరకు రోడ్డు ధ్వంసం అయిందని గ్రామస్తులు తెలిపారు, వివరణ కొరకు తహశీల్దార్ బోయిని రాంచంద్రం ను చెరవాణి ద్వారా ప్రయత్నించగా ఆయన సెల్ ఫోన్ ఎత్తడం లేదు.

# నేడు అత్యంత పవిత్రమైన ముక్కోటి ఏకాదశి

**-ముక్కోటి ఏకాదశి రోజున ఉత్తరద్వార దర్శనం చేస్తే మహా పుణ్యం**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 9 :** ప్రతి సంవత్సరం వచ్చే 24 ఏకాదశులలో ముక్కోటి ఏకాదశి ఎంతో పవిత్రమైనది. ఈ రోజున శ్రీమన్నారాయణ స్వామిని ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకుంటే అనంతమైన పుణ్యఫలం లభిస్తుందని శాస్త్రాల్లో చెప్పబడింది. పవిత్ర నది లో స్నానం చేసి నారాయణ స్వామిని దర్శించుకోవాలి. భారతీయులు కాంతిని ఆరాధించేటటువంటి వారు. ప్రాజ్ఞుఖంగా ప్రయాణించే వారు. దేహంలో ఎప్పుడూ కూడా ఎడమ భాగాన్ని కుడి భాగం నియంత్రిస్తూ ఉంటుంది. వామ భాగం స్త్రీ సంబంధితమైన భాగం. ప్రేమ, పారమార్థిక దృష్టి, లౌకిక సుఖములు, ఆనందములు ఇవన్నీ కూడా ఉత్తర దిక్కాగంలో ఉంటాయి. వీటన్నింటినీ నియంత్రించేది ఎడమ భాగం. అలాగే మన దృష్టి కూడా నిరంతరం ఎడమ వైపుకే ప్రసరిస్తూ ఉంటుంది. ఉత్తరం



దిక్కుకు ధనము, సంపద వంటి వాటికి ప్రాముఖ్యత ఉంది. అన్నిటి కంటే మించి ఈ విశాల విశ్వమంతా కూడా తన చుట్టూ తానూ తిరుగుతూ సూర్యుడి చుట్టూ తిరుగుతుంది. ఈ విశ్వంలో ఉండే అంతర్భాగము అక్సిల్ అంటారు. దానిని అది దీనికి వ్యతిరేకంగా తిరుగుతూ ఉంటుంది. ఈ విశ్వము దక్షిణం వైపు నుంచి ఉత్తరం వైపుకు ఆంటీ క్లాక్విస్ తిరుగుతూండగా అందులోని అంతర్భాగం ఉత్తరం వైపు నుంచి దక్షిణానికి క్లాక్విస్ తిరుగుతుంది. "ప్రాగ్ ఆరభ్య దక్షిణేణ వర్తనం" మన హిందూ ధర్మంలో అందుకోసమే ఆలయానికి వెళ్తే ప్రదక్షిణ చేయాలి – ప్రాగ్ ఆరభ్య దక్షిణేన వర్తనం. ఉత్తరంగా, ఈశాన్యంగా, తూర్పుగా, ఆగ్నేయం, దక్షిణం ఇలా ప్రదక్షిణ చేస్తూ ఉంటాం. కనుక ఈ రెండింటి మధ్య ఉండే వైరుధ్యం వల్ల కలిగిన ఆకర్షణ శక్తి చేత మనం ఈ భూమి మీద అంటిపెట్టుకొని ఉన్నాం. దానికే భూమ్యాకర్షణ శక్తి అని పేరు. ఈ రోజున ఉత్తర దిగ్భాగ మార్గాన్ని అనుసరించి ఇంక రెండు మూడు రోజులలో సూర్యనారాయణ మూర్తి ఉత్తర దిగ్భాగంలో ప్రయాణం చేస్తూంటాడు. ఈరోజున మనం ఉత్తర దిగ్భాగంతో ప్రయాణం ప్రారంభం చేసినట్లయితే తప్పకుండా కైవల్యం లభిస్తుంది. ఈ భూమితో ఉండే ఆకర్షణ సంబంధిత సంబంధాలన్నీ కూడా తొలగిపోయి ఆ శ్రీమన్నారాయణ మూర్తిని చేరుకుంటాము. భవ బంధనాలన్నీ కూడా తొలగిపోతాయి. అనే రహస్యాన్ని కనుగొన్న ప్రాచీనులు ఈ అంశాలన్నీ కూడా శాస్త్రోక్తంగా చెప్తే అందరికీ అర్థం అవుతాయో లేదో అనే ఉద్దేశ్యంతో కథలను జోడించి విభీషణ శరణాగతి కథ, వైకుంఠ ఏకాదశి కథ, ముప్పది మూడు కోట్ల దేవతలతో ఆ స్వామి ఈనాడు మనకు దర్శనమిస్తాడు అని శాస్త్రాల్లో చెప్పబడింది. మూడు కోట్లతో రంగధాముని దర్శనమిస్తాడు. ఇలా చెప్పి ఆలయాల ప్రాముఖ్యత చెప్పబడింది. మన ప్రయత్నం కాకుండా గురువుతో ప్రయత్నం కావాలి. స్వప్రయత్నం కూడదు అంటుంది ధర్మము. కాబట్టి నారాయణుడే అటువంటి మనలో జ్ఞానమును ప్రేరేపించు వాడు. ఆయన ప్రపన్నుడు. అడిగిన వాళ్ళందరికీ కూడా ఆశ్రయం ఇచ్చే ప్రపన్నుడు. ఎవరిని రక్షించాలా? అని సంసిద్ధుడై ఉంటాడు. కాబట్టి ఉత్తర ద్వార దిశగా మనం ప్రయాణం చేస్తే తప్పకుండా కోరిన కోరికలు నెరవేరుతాయి. అన్నింటికంటే కోరవలసింది ఏమున్నది? ఈ లోకంతో భవ బంధనాల నుంచి విముక్తి. మోక్షము అంటే "ముచిల్ మోక్షణే" అని అర్థం. బంధనాలనుంచి ముక్తిని పొందడము, విముక్తిని కలిగించుకోవడము అని అర్థం. అందుకే ఉత్తర దిశ ఇంత ప్రాముఖ్యం కలది, ఇంతగా విశేషత ఈ పండుగకు ఉన్నది.

## డైరీ, క్యాలండర్ ఆవిష్కరించిన కలెక్టర్

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 9 :** ఎల్ఐసి డైరీ, క్యాలండర్ లను గురువారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆవిష్కరించారు. ఎల్ఐసి ఏజెంట్ పోసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ముద్రించిన డైరీలు, క్యాలండర్లను జిల్లా కలెక్టరేట్ లో విడుదల చేసి పంపిణీ చేశారు. భీమా రంగంలో



యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని వాటిని యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం పోసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ఎల్ఐసి భీమా సంస్థ ఎందరికో ఉపాధి అవకాశాలు కల్పించిందని అభిప్రాయపడ్డారు. పాలసీదారులకు ఎల్ఐసి మెరుగైన సేవలు అందిస్తోందని అన్నారు.

## సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీల్లో మానేరు విద్యార్థుల ప్రతిభ



**చురకలు ప్రతినిధి కరీంనగర్,జనవరి 08 :** తెలంగాణ రాష్ట్రంలో డిసెంబర్ 27 నుంచి జనవరి 2 వరకు జరిగిన సీఎం కప్ 2024 రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో కరీంనగర్లోని మానేరు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు పాల్గొని సత్తా చాటినట్లు పీఈటీ సిలివేరి మహేందర్ తెలిపారు.. పాఠశాలకు చెందిన 38 మంది విద్యార్థులు వివిధ క్రీడల్లో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనగా వుషు లో 45 కేజీలలోపు విభాగంలో పాల్గొన్న ఎల్ త్రిశాంత్ అద్వితీయ ప్రతిభ కనబరిచి కాంస్య పతకం సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బుదవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను మానేరు విద్యాసంస్థల అధినేత కదారి అనంతరెడ్డి అభినందించారు. సీఎం కప్ రాష్ట్ర పోటీల నిర్వాహకులు అందించిన టీ షర్ట్లను ఆయన విద్యార్థులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేవలం మానేరు పాఠశాల నుంచి 38 మంది విద్యార్థులు సీఎం కప్ రాష్ట్ర పోటీల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. జూడో, వుషు, బేస్బాల్, సాఫ్ట్బాల్, రెజ్లింగ్ క్రీడల్లో విద్యార్థులు రాష్ట్ర పోటీల్లో పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ కదారి సునీతా రెడ్డి, ప్రిన్సిపల్ జి సరితా రెడ్డి, పిఈటీలు సిలివేరి మహేందర్, జహేదా, శిరీష, తిరుపతి, స్వామిలతో పాటు ఉపాధ్యాయు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కమాన్‌పూర్ మండల బిజెపి అధ్యక్షునిగా సతీష్

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 9 :** కమాన్ పూర్ మండల బిజెపి అధ్యక్షునిగా కొయ్యడ సతీష్ ను నియమిస్తూ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సునీల్ రెడ్డి నియామకం చేశారు. కమాన్ పూర్ మండలంలోని రొంపికుంట గ్రామానికి చెందిన సతీష్ బిజెపిలో చురుకైన నాయకునిగా ఉంటూ మండల ప్రధాన కార్యదర్శి పదవిని చేశాడు. అలాగే అతని పార్టీ విచ్చేసిన సేవలను గుర్తించి అధిష్ఠానం ఆదేశాల



మేరకు సునీల్ రెడ్డి అధ్యక్ష పదవిని అప్పగించారు. తన నియమాకానికి కృషి చేసిన కమాన్ పూర్ బిజెపి నాయకులు మట్ట శంకర్ మచ్చ గిరి రాము జంగేపల్లి అజయ్ మల్లారపు అరుణ్ బర్ల సదయ్య మట్ట మల్లేష్ తిరుపతి తేజ సతీష్ కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించినందుకు గాను పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలిపే ధ్యేయంగా పనిచేస్తానని సతీష్ తెలిపారు.

# జాతీయ బీసీ సంఘం యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా శీలం స్వామి



**చురకలు విలేకరి,ముస్తాబాద్, జనవరి 9 :** గురువారం రోజున హైదరాబాద్ విద్యానగర్ లోని కార్యాలయంలో జాతీయ బీసీ యూత్ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన శీలం స్వామిని నియమించిన బీసీ యూత్ సంఘం జాతీయ అధ్యక్షుడు గడ్డం నర్సింహా.ఈ సందర్భం గా శీలం స్వామి మాట్లాడుతూ.. గత 14 సంవత్సరాల నుండి ఉద్యమ పోరాటంలో పాల్గొంటూ.. బీసీల కోసం నిరంతరం పోరాడుతూ... బీసీ సంఘంలో చురుకుగా పాల్గొని క్రింది స్థాయి నుండి అవకాశాలు పొందుతూ ఈరోజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అవకాశం రావడం పట్ల సంతోషిస్తు న్నాను.... తనపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన జాతీయ అధ్యక్షుడు గడ్డం నర్సింహాకు మరియు సంఘం జాతీయ నాయకత్వానికి, రాష్ట్ర నాయకులకు ధన్యవాదాలు, కృతజ్ఞతలు. మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులను మార్గదర్శకంగా తీసుకొని వారి ఆశయసాధనే లక్ష్యంగా పని చేస్తాను, బీసీ యువత, నిరుద్యోగ, కార్మిక, కర్షకుల పక్షాన నిరంతరం పోరాటం చేస్తాను, తమ హక్కుల సాధనే ధ్యేయంగా పని చేస్తూ... బీసీ సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకపోతూ అవి సాధించే దిశగా పోరాటం చేస్తాను.

# ప్రభుత్వ భూమిని కబ్జా కాకుండా రక్షించాలి

**-వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో చలో తహాశీల్దార్ కార్యాలయం ముట్టడి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 09 :** ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లి గ్రామ శివారులోని సర్వే నంబర్ 262 278, 253, 250 లలో 12-38 ఎకరాల ప్రభుత్వ అసైన్డ్ భూమి దశాబ్దాలుగా వట్టిగానే ఉందని తాసిల్దార్ బోయిని రామచందర్ కు ఇచ్చిన ఫిర్యాదులో బండ లింగంపల్లి గ్రామస్తులు పేర్కొన్నారు, ప్రస్తుతం అట్టి భూమిని గ్రామంలోని ఎస్సీ కులస్తులు కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని మా గ్రామంలోని వివిధ కులాల కు చెందిన రైతులు వడ్లను ఆరబెట్టుట కోసం మార్కెట్ కమిటీ కోసం లేదా ఇతర ప్రభుత్వ అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వ అవసరాల కోసం అట్టి భూమిని వినియోగించవలసి ఉందని తమ గ్రామంలోని ప్రభుత్వ భూములను రక్షించాలని కబ్జా కాకుండా చూడాలని వారు వినతి పత్రంలో కోరారు.దౌర్జన్యంగా కబ్జా చేస్తున్నందున ప్రభుత్వ భూములను కాపాడాలని బండలింగంపల్లి గ్రామానికి చెందిన వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో సుమారు 500 మంది ఎల్లారెడ్డిపేట తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు, బండ లింగంపల్లి గ్రామం నుంచి ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పాత బస్టాండ్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు బండలింగంపల్లి గ్రామానికి చెందిన వివిధ కుల సంఘాలు తమ గ్రామంలోని ప్రభుత్వ భూములను రక్షించాలని కోరుతూ మౌన ప్రదర్శన తహాసిల్దార్ కార్యాలయం వరకు చేశారు.ఈ కార్యక్రమంలో బండలింగంపల్లి గ్రామానికి చెందిన వివిధ కుల సంఘాల సభ్యులు 500 మంది వరకు పాల్గొన్నారు.

## కళాశాలను సందర్శించిన ఇంటర్మీడియట్ బోర్డ్ అబ్జర్వర్ వసుంధర దేవి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 09 :** ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎల్లారెడ్డిపేట ను ఈరోజు 9-1-2025 బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ హైదరాబాద్ నుండి వచ్చిన అబ్జర్వర్ కె వసుంధర దేవి గారు కళాశాలను సందర్శించి వివిధ రికార్డులను పరిశీలించడం జరిగింది. దీనిలో భాగంగా విద్యార్థులతో ముఖాముఖి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థులను అధ్యాపకులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం కళాశాల ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని ఆదేశించారు. విద్యార్థులు కష్టపడి , ఇష్టపడి, లక్ష్యం పెట్టుకుని ఏకాగ్రతతో చదివితే విజయం అంత కష్టమేమీ కాదని అన్నారు. యాక్షన్ ప్లాన్ ప్రకారం అధ్యాపకులు విద్యార్థులను వార్షిక పరీక్షలకు సిద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లాలోనే మంచి ఉత్తీర్ణత శాతాన్ని సాధించి ప్రథమ స్థానంలో కళాశాలను నిలవాలని అధ్యాపకులను ఆదేశించారు.జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వై శ్రీనివాస్ మాట్లాడుతూ అధ్యాపకులు కష్టపడి రాబోయే వార్షిక పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేసి మంచి ఉత్తీర్ణతను సాధించాలని ఆదేశించడం జరిగింది. ఇకనుండి వారానికి ఒకసారి కళాశాలను సందర్శించి విద్యార్థుల నైపుణ్యాలను పరిశీలిస్తానని అధ్యాపకులను ఆదేశించాడు. విద్యార్థులకు ఈరోజు వచ్చిన అధికారుల చేతుల మీదుగా అల్పాహారం అందించడం జరిగింది. ఇందులో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వై శ్రీనివాస్,కళాశాల ఇంచార్జ్ వాసరవేణి పరుశురాములు, ఉపన్యాసకులు,ఖ్యాతం సత్యనారాయణ, మాదాసు చంద్రమౌళి, చెరుకు భూమక్క ,బుట్ట కవిత ,నీరటి విష్ణు ప్రసాద్, గీత, సాగర్, ప్రవళిక ,గౌతమి. బోధ నేతర సిబ్బంది విమల్ కుమార్, తాజుద్దీన్, సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జెడ్పిటిసిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 9 :** కమాన్ పూర్ మాజీ జెడ్పిటిసి ఈనగంటి జగదీశ్వరరావు ను కాంగ్రెస్ నాయకులు హైదరాబాదులో గురువారం పరామర్శించారు. గత కొంతకాలంగా జగదీశ్వరరావు అనారోగ్యంతో బాధపడుతూ ఉండటంతో ఆయనను కలిసి యోక్షేమాలు తెలుసుకున్నారు. ఆయనను కలిసిన వారిలో నాగేపల్లి మాజీ సర్పంచ్ ఎల్లె రామ్మూర్తి, కమాన్ పూర్ మాజీ సర్పంచ్ కొంతం సత్యనారాయణ, కమాన్ పూర్ మాజీ ఉపసర్పంచ్ పిల్లి రాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొన్నం సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వానరానికి అంత్యక్రియలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 9 :** అనారోగ్యంతో మృతి చెందిన వానరంకి రామగుండం కార్పొరేషన్ ఎనిమిదవ కాలనీలో అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది. స్థానిక 8వ కాలనీ 16వ డివిజన్ సాయి మారుతి నగర్ రోడ్ షిర్కే క్వార్టర్ స్ లో అనారోగ్యంతో మృతి చెందిన వానరం కి స్థానిక అబ్దుల్ కలాం స్టేడియం సమీపం లో అంత్యక్రియలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మరియు హనుమాన్ దేవాలయం కమిటి సభ్యులు హిందూ వాదులు ఆకుల శశి కుమార్,దాసరి శ్రీనివాస్,అనిల్ కుమార్,ధర్మేందర్,రమేష్, నానాజీ, శంకర్,చెన్నూరు మధుసతీష్, కనకరాజు,రాజ్ కుమార్,రామంచ శ్రవణ్,విక్కీ, సాయి,తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్ట్



**చురకలు విలేఖరి వీణవంక జనవరి 09 :** వీణవంక మండలంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులను గురువారం పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. హైదరాబాదులో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను ఏసీబీ విచారణ జరుగుతున్న నేపథ్యంలో హైదరాబాదుకు వెళుతున్నారనీ ముందస్తు అరెస్టు చేయడం జరిగింది. వీణవంక గ్రామ మాజీ సర్పంచ్ నీల కుమార్, గ్రామ అధ్యక్షులు తాళ్లపల్లి మహేష్, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యువ నాయకులు నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి లు ఉన్నారు.

## ఆంధ్రప్రభ క్యాలెండర్ ఆవిష్కరణ

**- ఆవిష్కరణ చేసిన ఎస్ఐ సిహెచ్ గణేష్**



**చురకలు విలేకరి,ముస్తాబాద్,జనవరి 9 :** ముస్తాబాద్ మండల కేంద్రంలో 2025 సంవత్సర ఆంధ్రప్రభ దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరణ చేసిన ముస్తాబాద్ మండల ఎస్ ఐ సిఏచ్ గణేష్.అనంతరం వారు మాట్లాడుతూ..సాంకేతికతను ఉపయోగించుకొని ఎప్పటికప్పుడు వార్తలు పాఠకులకు అందిస్తూ వారి మదిలో ఆంధ్రప్రభ చురగొన్నదని అన్నారు. విశ్లేషణమైన కథనాలు,మానవీయ కోణంలో రాసే వార్తలతో ప్రజల మన్ననలు పొందుతుందని.. ఆంధ్రప్రభ దినపత్రిక ప్రచురించే వార్తలు ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ఎంతో మేలు చేస్తున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబంది,తదితర పత్రికయులు పాల్గొనారు.

## వైభవంగా అమ్మవారి సారే

**-మహిళ భక్తుల ఆధ్వర్యంలో నగర సంకీర్తన**

**-గోదా గోష్టి సందర్భంగా**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 09 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి గోదా రంగనాథుల స్వామివారి కళ్యాణం ఈనెల 12న స్థానిక దేవాలయంలో అంగరంగ వైభవంగా వేద పండితుల మధ్య నిర్వహిస్తున్న సందర్భంగా గురువారం అమ్మవారికి ఘనంగా సారే సమర్పించుకున్నారు. మహిళా భక్తులు తీసుకువచ్చిన అలంకరణ వస్త్రాలు అమ్మవారికి సమర్పించుకున్నారు. అనంతరం పురవీధుల గుండా మహిళా భక్తులు కలిసి భజన కీర్తనలతో, భక్తి పాటలతో ఊరేగింపును నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు బిట్కూరి నవీన్ స్వామి,ఆలయ కమిటీ అధ్యక్షులు గడ్డం జితేందర్, ఉపాధ్యక్షులు గంట వెంకటేష్ గౌడ్, మాజీ వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు మేగి నరసయ్య, హరికృష్ణ భక్తుడు ఈశ్వర్, గన్న పద్మారెడ్డి, పోతు ఆంజనేయులు, ముత్యం రెడ్డి, రామ్ రెడ్డి, సిరి గాద రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ డ్రైవింగ్ చేయాలి

**-జిల్లా రవాణా శాఖాధికారి శ్రీనివాస్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 9 :** ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ డ్రైవింగ్ చేస్తే ప్రమాదాలు జరుగవని, జీబ్రా క్రాసింగ్ భద్రత గురించి స్కూల్ యాజమాన్యం చక్కగా వివరించారని జగిత్యాల జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని సూర్య గ్లోబల్ పాఠశాలలో జాతీయ భద్రతా మాసోత్సవాలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ మాట్లడుతూ జిబ్రాక్రాసింగ్ భద్రత, ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు భద్రతా నియామాలు, ప్రాంతీయ చిత్రాలు చిన్నారులు చాలా బాగా చిత్రీకరించి, అవగాహన కల్పించడం ఆనందదాయకమన్నారు. హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం , మద్యం త్రాగి బండి నడపడం వలన జరిగే ప్రమాదాలను వివరించారు. హెల్మెట్ ధరించి వాహనం నడుపు తున్న వారిని అభినందిస్తూనే హెల్మెట్ ధరించని వారికి జరిమానాలు విధించాలన్నారు. వాహనదారులు బయటకు వెళ్లేటప్పుడు, కుటుంబ సభ్యులు తమ కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రమాదాల్లో పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందన్నారు. వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని, అతివేగం అనర్థదాయకమని, మద్యం తాగి వాహనం నడపవద్దని చెప్పారు. ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని హెచ్చరించారు. ట్రాఫిక్ ఎస్సై మల్లేశం మాట్లాడుతూ హెల్మెట్ ధరించిన వాహనదారులకు పూలు అందించి అభినందించారు. పాఠశాల డ్రైవర్లకు హెల్మెట్లను బహుమతిగా అందించారు.పాఠశాలలో ట్రాఫిక్ గురించి చిత్రాలను ప్రదర్శించిన చిన్నారులను అధ్యాపక బృందాన్ని డీటీఓ శ్రీనివాస్, ట్రాఫిక్ ఎస్సై మల్లేశంలు అభినందించారు. ఈ కార్యక్రమంల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ రావు, డైరక్టర్స్ హరిచరణ్ రావు, మౌనికరావు, రజిత , అసిస్టెంట్ మీటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లు రామారావు, ప్రమీల, అభిలాష్, రియాజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నాగేపల్లిలోని విద్యుత్ సమస్యలను పరిష్కరించండి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 9 :** రామగిరి మండలం లోని నాగేపల్లి గ్రామం లో ప్రధానమైన విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని నాగేపల్లి మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య ముదిరాజ్  విద్యుత్ వినియోగదారుల ఫోరం అధికారులకు తెలియజేశారు.ఇందులో రామగిరి మండలం నాగేపల్లి గ్రామం లోని విద్యుత్ కు సంబదించి నాగేపల్లి గ్రామంలోని ప్రధాన సమస్యలు ఇలా ఉన్నాయి. నాగేపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనిలో నిర్మిస్తున్న ఎమ్మార్పీఎస్ భవనానికి అడ్డుగా ఉన్నందున. నిర్మాణం ఆగిపోయింది కావున విద్యుత్ వైర్లు తొలగించాలని కోరారు.నాగేపల్లి గ్రామంలోని ఎస్సికాలనిలో మినీ ట్రాన్స్ఫార్మర్ కెపాసిటీ సరిపోనందున రాత్రుళ్ళు కరెంటు ట్రిప్ అవ్వడంతో ఇబ్బందిపడుచున్నం కావున మరొక ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసి విద్యు సమస్యను తొలగించాలని కోరారు.నాగేపల్లి గ్రామంలోని సి బ్లాక్ లో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంక్ మరియు బోరేవేల్ కు లైన్ వేయుటకు మరియు త్రీ ఫేస్ కరెంటు ఇవ్వాలని కోరారు.నాగేపల్లి గ్రామంలోని సి బ్లాక్ లో ఇండ్లు నిర్మించుకోవడం వలన గ్రామం వేగంగా విస్తరించడం వలన వారికీ విద్యుత్ అవసరాల నిమిత్తం అదనపు పోల్స్ వేయాలని కోరారు. విద్యుత్ తీగలు లూస్ ఉన్నచోట అదనపు విద్యుత్ స్తంభాల వేయాలని కోరారు. తెలంగాణా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన గృహజ్యోతి ఉచిత విద్యుత్ పథకం లో దాని అర్హులైన వారికీ గృహజ్యోతి ఉచిత విద్యుత్ పథకం అమలు చేయాలని కోరారు.అలాగే కల్వచర్లలో స్మశాన వాటిక వద్ద పై నుండి విద్యుత్ తీగలు పోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని వెంటనే విద్యుత్ లైన్ ను వేరే చోటికి మార్చాలని కమాన్ పూర్ మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి కల్వచర్ల తాజా మాజీ సర్పంచ్ గంట పద్మ అధికారులను కోరారు.

# ఎల్ఎండి పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్‌కి బెస్ట్ ఫర్ఫార్మెన్స్ అవార్డు



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జనవరి 09 :** తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ఎన్ నరేష్ గారికి 2024 సంవత్సరానికి గాను బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డును గురువారం కమిషనర్ అభిషేక్ మహంతి చేతుల మీదుగా అందుకున్నారు.

# బతికెపల్లిలో పశు వైద్యశిబిరం



**చురకలు విలేకరి, జగిత్యాల, జనవరి 9 :** పెగడపల్లి మండలంలోని బతికెపల్లి గ్రామంలో గురువారం పశుగణాభివృద్ధి సంస్థ కరీంనగర్, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 184 పశువులకు గర్భనిర్ధారణ పరీక్షలు, కట్టు నిల్వకపోవడం సమస్యలు, గర్భకోశ సమస్యలకు చికిత్స అందంఇచారు. అనంతరం పశుగ్రాస విత్తనాలను రైతులకు సబ్సిడి ధరల్లో అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్య సంవర్ధక అధికారి డా.మనోహర్, పశుగణాభివృద్ధి సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ డా.ఎస్పీ రెడ్డి, జగిత్యాల అసిస్టెంట్ డైరెక్టర్ డా.నరేష్, మండల పశువైద్యాధికారి లింగాల హేమలత, ఎంపిడివో శ్రీనివాస్ రెడ్డి, డా. కిరణ్ రెడ్డి, డా. కమలాకర్, డా.రాజేందర్ రెడ్డి, డా.శ్రీనివాస్,డా. రాజ్కుమార్, డా.వేణుగోపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ చంద్రకర్ హంతకులను ఉరితీయాలి

**-జర్నలిస్టుల రక్షణకు కఠిన చట్టాలు రూపొందించాలి**
**-టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ఘన నివాళి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జనవరి 9 :** చత్తీగడ్ రాష్ట్రం బస్తర్ జిల్లా బీజాపూర్ ప్రాంతానికి చెందిన సీనియర్ జర్నలిస్టు ముఖేష్ చంద్రకర్ ను అత్యంత పాశవీకంగా హత్య చేసిన హంతకులను వెంటనే ఉరితీయాలని కరీంనగర్ టియుడబ్ల్యూజేయు జిల్లా శాఖ డిమాండ్ చేసింది. గురువారం సాయంత్రం  నగరంలోని గీత భవన్ చౌరస్తా తెలంగాణ చౌక్‌లో జర్నలిస్టులు కొవ్వొత్తులతో ఘన నివాళి అర్పించారు ఈ సందర్భంగా జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు గాండ్ల శ్రీనివాస్ కొయ్యడ చంద్రశేఖర్ మాట్లాడుతూలు నిజాలను నిర్భయంగా రాస్తే  విలేకరులపై దాడులు చేయడం అత్యంత హేయమైన చర్య అని అన్నారు. జర్నలిస్టు రక్షణ కోసం కఠినమైన చట్టాలు తీసుకు రావాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉత్తమ సమాజ నిర్మాణం కోసం అహర్నిశలు శ్రమించే జర్నలిస్టులపై కక్షపూరిత వ్యవహారం సరైన విధానం కాదని అన్నారు. 120 కోట్ల అవినీతిని బయటపెట్టినందుకే హత్య చేయడం అత్యంత దుర్మార్గం అన్నారు. ఇలాంటి సంఘటనలు దేశ వ్యాప్తంగా ఎక్కడ జరిగిన జర్నలిస్టులు సంఘటితంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో  జిల్లా కోశాధికారి గాజుల వెంకటేష్, ఉపాధ్యక్షులు గాండ్ల సంపత్, ఏ శైలేందర్ రెడ్డి సంయుక్త కార్యదర్శి పూలు సంపత్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎలక్ట్రాన్ మీడియా ప్రధాన కార్యదర్శి యు రవీందర్, ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యులు జె మారుతి స్వామి రాష్ట్ర హెల్త్ కమిటీ సభ్యులు నర్సింగ్గోజు మహేంద్ర చారి స్పోర్ట్స్ అండ్ కల్చర్ కమిటీ కన్వీనర్ వి సదానందం కార్యవర్గ సభ్యులు జన్నారం శ్రీనివాస్, ఎండి రఫీ, రేండ్ల నరసింగం, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పూదరి వెంకటేష్, ఎండి అలీముద్దీన్, వేణుగోపాలరావు, ప్రవీణ్ కుమార్, సతీష్, యాకయ్య, సలీం, అజీమ్, శేఖర్, అనిల్, సుధీర్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## నంది మేడారం

# పాఠశాల ఎంపిక అవడం హర్షనీయం



**-జిల్లా విద్యాధికారి డి మాధవి**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 9 :** జాతీయ ఇన్ స్పైర్ అవార్డ్స్ మనక్ ప్రదర్శనకు నందిమేడారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాజెక్ట్ ఎంపిక అవడం హర్షనీయమని పెద్దపల్లి జిల్లా విద్యాధికారి డి మాధవి అన్నారు. పెద్దపల్లి జిల్లాలోని నంది మేడారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి పి.అభిలాష్(10వ తరగతి) రూపొందించిన "సౌరశక్తితో ఉప్పు నీటి శుద్ధి" ప్రాజెక్ట్ రాష్ట్ర స్థాయి ఇన్ స్పైర్ అవార్డుల ప్రదర్శనలో రాణించి జాతీయ స్థాయికి ఎంపికైనట్టు జిల్లా విద్యాశాఖాధికారి డి.మాధవి తెలిపారు. ఎస్.వి.కె.ఎం పాఠశాల జడ్చర్ల వేదికగా గత మూడు రోజులుగా నిర్వహించిన ఆర్.ఎస్.బి.వి.పి,ఎస్.ఎల్. ఇ.పి.సి వైజ్ఞానిక ప్రదర్శనలు గురువారం సాయంకాలం ఘనంగా ముగిశాయి. ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక శాసనసభ్యులు జె.అనిరుద్ రెడ్డి,కలెక్టర్ విజయేంద్ర  బోయి మహబూబ్ నగర్ డి.ఇ.ఓ ప్రవీణ్ చేతులమీదుగా అభిలాష్,గైడ్ టీచర్ వి.రజిత సర్టిఫికెట్, జ్ఞాపికలు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి బి.రవి నందన్ రావు,ఎం.నరేష్, పి.శైలజ, కె.నాగరాజు పలువురు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రపంచ వేదికపై ప్రసంగించాలి

-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



చురకలు ప్రతినిధి కరీంనగర్ జనవరి 9 : ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రపంచ వేదికపై తమ ఉపన్యాసాలను ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆకాంక్షించారు.గన్నేరువరం మండలం జంగపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో "టెడ్ ఎడ్ స్టూడెంట్స్ టాక్స్ క్లబ్" ను, విద్యార్థుల అవగాహన కోసం ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ ని జిల్లా కలెక్టర్ గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ జంగపల్లి ప్రభుత్వ పాఠశాల టెడ్ ఎడ్ కోచింగ్ కోసం గుర్తింపు పొందిన రాష్ట్రంలోనే ఏకైక ప్రభుత్వ పాఠశాల అని చెప్పారు. ఈ గుర్తింపు వెనుక ఎంతోమంది ప్రభుత్వ ఉపాధ్యాయుల కృషి ఉందని తెలిపారు. ఈ శిక్షణ ప్రభుత్వ విద్యార్థులకు భవిష్యత్తులో మంచి మార్గం చూపుతుం దన్నారు. విద్యార్థులంతా టెడ్ ఎడ్ లో పాల్గొనాలని సూచించారు. ఉపాధి, ఉద్యోగ సాధనకు భావవ్యక్తీకరణ చాలా ముఖ్యమని అన్నారు.టెడ్ వేదికపై ప్రభుత్వ విద్యార్థి సత్తా చాటి మిగతా విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. తద్వారా భవిష్యత్తులో జరగబోయే పోటీలకు మరింతమంది ముందుకు వస్తారని సూచించారు. ఆత్మవిశ్వాసం తో, శ్రద్ధతో ఏదైనా సాధ్యమేనని తెలిపారు. టెడ్ ఎడ్ లో పాల్గొనేందుకు ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్స హించాలని అన్నారు.విద్యార్థుల్లో ప్రేరణ పెంపొందించే సినిమాలను చూపిం చాలని, ఆ సినిమాపై విద్యార్థుల అభిప్రాయాన్ని పేపర్ పై రాయించాలని సూచించారు.ఈ సందర్భంగా జంగపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రత్యేకతలను సూచించే పిపిటిని కలెక్టర్ తిలకించారు. మత్తు పదార్థాలు, స్నేహిత, నషా ముక్త భారత్, కుక్కకాటు-జాగ్రత్తలు, కిచెన్ గార్డెన్, ఫోక్సో చట్టం వంటి వాటిపై విద్యార్థులు ప్రదర్శించిన ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. రామ్ చరణ్ అనే విద్యార్థి గీసిన కలెక్టర్ చిత్రపటాన్ని కలెక్టర్ కు అందజేశారు.అనంతరం పాఠశాలలో వండిన మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. వంటగదిని, వంట పాత్రలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు, మండల విద్యాధికారి రామయ్య, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ప్రధానోపాధ్యా యురాలు కే.శారద పాల్గొన్నారు.

# "మీ టికెట్" ఈ యాప్.ప్రారంభించిన ఐటీ మంత్రి



చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 9 : మీ టికెట్ యాప్ ను రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు గురువారం హైదరాబాద్లో లాంచనంగా ప్రారంభించారు.ఇక నుంచి టికెట్ ఏదైనా 'మీ టికెట్ ' యాప్ ఒక్కటీ మీ దగ్గరుంటే చాలు. ఆర్టీసీ, మెట్రో టికెట్లు, తెలంగాణాలోని అన్ని ప్రముఖ దేవాలయాల్లో దర్శనం, ఇతర సేవలకు సంబంధించిన టికెట్లు, పార్కులు, ఇతర పర్యాటక స్థలాల్లో క్యూలైన్లలో నిరీక్షించాల్సిన అవసరం లేకుండా ఎంట్రీ టికెట్లను ఒకే ఒక్క క్లిక్ తో మీసేవ రూపొందించిన టికెట్ యాప్ లో బుక్ చేసుకోవచ్చు. తెలంగాణా డిపార్ట్ మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ సర్వీసెస్ డెలివరీ(ఈఎస్డీ) రూపొందించిన ఈ 'మీ టికెట్' యాప్ ను ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు గురువారం సచివాలయంలో లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. 'ప్రజలకు సుపరిపాలన అందించాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం లక్ష్యం. టెక్నాలజీ సాయంతో పౌర సేవలను ప్రజల ముంగిటకు చేరవేస్తున్నాం.ఈ ప్రక్రియలో సంబంధిత నిపుణులను భాగస్వామ్యం చేస్తున్నాం. అన్ని రకాల టికెట్ బుకింగ్స్ ను ఒకే ప్లాట్ ఫాంపైకి తెచ్చేందుకు వీలుగా ఈ యాప్ ను రూపొందించాం.రాబోయే రోజుల్లో ఇలాంటి తరహా యాప్ లను మరిన్ని అందుబాటులోకి తీసుకొస్తాం' అని వివరించారు. 'ఈ యాప్ లో తెలంగాణలోని 15 ప్రముఖ దేవాలయాలు, 129 పార్కులు, 54 బోటింగ్ ప్రదేశాలు, జూ, మెట్రో, ఆర్టీసీ, మ్యూజియాలు, ప్లే అండ్ ఎంటర్ టైన్ మెంట్ జోన్స్ కు సంబంధించిన టికెట్లను తీసుకోవచ్చు. జీహెచ్ఎంసీ పరిధిలోని కమ్యూనిటీ హాళ్లు, జిమ్ లు, స్పోర్ట్స్ కాంప్లెక్స్ లను బుకింగ్ చేసుకోవచ్చు. మీరు ఎంచుకున్న లొకేషన్ కు సమీప ప్రాంతాల్లోని చూడదగిన ప్రదేశాలుంటే.. ఆ సమాచారం కూడా యాప్ లో ఆటోమేటిక్ గా కనిపిస్తుంది' అని తెలిపారు.ఈ యాప్ ను చాలా సులువుగా వినియోగించుకోవచ్చు. యూపీఐ ద్వారా చెల్లింపులు చేయొచ్చు. ఇతర ప్లాట్ ఫాంల మాదిరిగా ఈ యాప్ లో అదనంగా ఎలాంటి ఛార్జీలను వసూలు చేయం' అని వివరించారు.కార్యక్రమంలో మీ సేవ కమిషనర్ రవి కిరణ్, పరిశ్రమల శాఖ కమిషనర్ డా.జి.మల్సూర్, జూపార్క్స్ డైరెక్టర్ డా.సునీల్, తదితరులు పాల్గొన్నారు.

# "ఆరోగ్య మహిళ" క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



చురకలు ప్రతినిధి కరీంనగర్ జనవరి 9 : వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వ ర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఏర్పాటు చేస్తున్న ఆరోగ్య మహిళ క్యాంపును సద్వినియోగం చేసుకొని ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. తిమ్మాపూర్ మండలంలోని రేణిగుంట గ్రామ పంచాయితీ కార్యాలయంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళ క్యాంపును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు.క్యాంపు నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించి రిజిస్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మహిళలతో మాట్లాడుతూ 45 రకాల వైద్య పరీక్షలను ఉచితంగా ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా నిర్వహి స్తున్నామని తెలిపారు. ప్రతి మహిళ ఉచిత వైద్య పరీక్షలు చేయించు కోవాలన్నారు. గ్రామంలోని ప్రతి మహిళకు తప్పనిసరిగా వైద్య పరీక్షలు జరగాలని, ఆరు నెలలకు ఒకసారి తప్పనిసరిగా ఈ ఉచిత వైద్య పరీక్షలు చేసుకోవాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనే కాకుండా గ్రామా ల్లోనూ క్యాంపులు నిర్వహించి ఆరోగ్య మహిళా పరీక్షలు చేయిస్తున్నామని తెలిపారు. వ్యాధి నిర్ధారణ అయిన వారిని గుర్తించి అవసరాన్ని బట్టి ప్రభుత్వ, ప్రైవేటు హాస్పిటల్లో ఉచితంగా మెరుగైన వైద్యం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ఎంపీడీఓ విజయ్ కుమార్, కోఆర్డినేటర్ సనా, కార్యదర్శి శ్రీధర్ పాల్గొన్నారు.

## శ్రీపాదస్మారక క్రికెట్ పోటీలను విజయవంతం చేయండి



చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 9 : రామగిరి మండలం సెంటినరీ కాలనీ రుద్రమదేవి ప్రాంగణంలో శుక్రవారం జరిగే క్రికెట్ పోటీలను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ రామగిరి మండల శాఖ అధ్యక్షుడు రొడ్డ బాపన్న సెంటినరీ కాలనీ టౌన్ అధ్యక్షుడు కాటా సత్యం కోరారు. ఈ మేరకు గురువారం ఐ ఎన్ టి యు సి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ ఈ టోర్నమెంట్ను రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి సోదరుడు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీనుబాబు ప్రారంభిస్తారని తెలిపారు. ప్రారంభ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు మాజీ ప్రజాప్రతి నిధులు ఐఎన్టియుసి నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కమాన్ పూర్ మండల మాజీ జడ్పీటిసి గంట వెంకటరమణారెడ్డి , నాయకులు ఆ రెల్లి కొమురయ్య గౌడ్, ముత్యాల శ్రీనివాస్ ,వనం రామచంద్రరావు, బర్ల శ్రీనివాస్ , తీగల సమ్మయ్య , బండారి సదానందం, మాజీ ఎంపీటీసీలు చిందాం మహేష్ పటేల్, ఉదుత శంకర్, అనిల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మెయింటెనెన్స్ డే



చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మంథని)జనవరి 9 : జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని గురువారం మంథని పట్టణం బస్ డిపో లో మైంటెనెన్సు దే నిర్వహించారు. డిపో మేనేజర్ శ్రవణ్ కుమార్ మైంటెనెన్సు సిబ్బందిని ఉద్దేశించి బస్సులను స్టీరింగ్, బ్రేక్ విషయంలో లోపములు లేకుండా తగు జాగ్రత్తలను తీసుకొని నిర్వహించాలని దీని ద్వారా ఆక్సిడెంట్ లను నివారించవచ్చని ఆయన వివరించారు. మెరుగైన సేవలను అందించినందుకు ఆర్. రమేష్ మెకానిక్, కె. సంపత్ శ్రామిక్ లను సన్మానించారు. అదేవిదంగా మంథని డిపో గత 2 సంవత్సరాలుగా ఆక్సిడెంట్ ఫ్రీ డిపో గా గుర్తించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఏంజెల్, ఆఫీస్ సూపరిడెంట్ ఎల్. ఆర్. రెడ్డి, ఎల్ హెచ్ శ్రీనివాస్, హెడ్ కాన్స్టేబుల్ వెంకటేశ్వర్లు, ఏ డి సి లు, మైంటెనెన్సు సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా బిజెపి మండల అధ్యక్షులు వీరే

చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 9 : పెద్దపల్లి జిల్లాలోని పెద్దపల్లి నియోజకవర్గం మంథని నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులను జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సునీల్ రెడ్డి గురువారం ప్రకటించారు. ఇందులో పెద్దపల్లి రూరల్ వేల్పుల రమేష్, పెద్దపల్లి టౌన్ పెంజాల ,రాకేష్, సుల్తానాబాద్ టౌన్ కుంటల నాగరాజు, సుల్తానాబాద్ రూరల్ కందుల శ్రీనివాస్ కాల్వ శ్రీరాంపూర్ చిలువేరు సంపత్ ,ఓదెల కారంగుల శ్రీనివాస్ ,జూలపల్లి కొప్పుల మహేష్, అలాగే మంథని నియోజకవర్గంలోని పలు మండలాల అధ్యక్షులు ఇలా ఉన్నారు. మంథని పట్టణం సబ్బాని సంతోష్, మంథని మండల్ వీరబోయిన రాజేందర్, కమాన్ పూర్ కొయ్యడ సతీష్, కాటారం పేజ్ రంజిత్ ,మహా ముత్తారం మడిపల్లి పూర్ణచందర్ లను నియమిస్తూ ఉత్తర్వులను అందజేశారు.